మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 19.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+16/12 Pages: 12 +16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 115 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

.... నిపుణ పేజీల్లో ....

- టొబాకో రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడ ఉన్నది?
- పెండ్లి సుంకాన్ని రద్దు చేసిన విజయనగర రాజు?
- ఫలాల అధ్యయన శాస్త్రాన్ని ఏమని పిలుస్తారు?
- ఎక్స్ కిరణాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
- మానవ శరీరంలో వెన్నెముక నరాలు ఎన్ని?

గురువారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 5-52. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి రాత్రి 12-32. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 9-03 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 1-28 నుంచి పగలు 2-56 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి పగలు 10-51 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-44 నుంచి పగలు 3-31. అమృతకాలం: పగలు 12-14 నుంచి పగలు 1-50 వరకు.



మేడ్చల్‌లో జరిగిన ప్రజాఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కాటగల్సుడే

- వందలమందిని బలిగొన్నాకే కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఇచ్చింది
- ఆనాటి ఒక్క తప్పిదంతో 60 ఏండ్లు తెలంగాణ గోసపడ్డది
- మళ్లా ఆ పొరపాటు చేయొద్దు.. కాంగ్రెస్‌కు తావివ్వొద్దు
- హైదరాబాద్ విస్తరిత ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్
- జడ్చర్ల, మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

*'పాలమూరు జిల్లా పచ్చని పంటల పాలుగారు జిల్లా' అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ కరువునేల తలరాత మారిన తీరును వివరించారు. 'పోరాటమే చెయ్యకుంటే ఇయ్యాల మేడ్చల్ జిల్లా అయ్యేదా?' అని ప్రశ్నించారు. జడ్చర్ల, మేడ్చల్‌లలో బుధవారం జరిగిన ప్రజాఆశీర్వాద సభలో స్థానిక అంశాలను ప్రస్తావిస్తూ సాగిన సీఎం ప్రసంగం ప్రజల్ని ఆలోచింపజేసింది.*

› 2

*కాంగ్రెస్ పార్టీ నిన్నగాక మొన్న కర్ణాటకలో గెలిచింది. ఆడ ఏం డైలాగులు కొట్టిండ్రు. 20 గంటల కరెంటు ఇస్తమన్నరు. నిన్ననే కర్ణాటక ముఖ్యమంత్రి.. 5 గంటల కరెంటిస్తం, అండ్లనే సగవెట్టుకోండ్రి అన్నడు. అది తెల్లందాన్క సగం, పొద్దుందాన్క సగం! ఇంట్ల పండాల్నా? బాయికాడ పండాల్నా? రైతులేం జేయాలె? ఇక్కడ కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు కడుపుల మాట కక్కిండు. రైతులకు ఎందుకు 24గంటల కరెంటు.. వేస్ట్.. 3 గంటలు సరిపోతదని మాట్లాడుతున్నడు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం!.. దళితబంధుకు జైభీం! ఉన్నది ఆగమాగమైతది. కరెంటు కాట గలుస్తది.* - సీఎం కేసీఆర్



## ప్రవళిక సోదరుడికి ఉద్యోగం

- ఆమె మృతికి కారణమైన వ్యక్తికి తగిన శిక్షపడేలా చూస్తాం
- ప్రవళిక కుటుంబసభ్యులకు మంత్రి కేటీఆర్ భరోసా › 3

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మంత్రి కేటీఆర్

# 90 కాదు.. 1000 కోట్లు!

**కర్ణాటకలో నగదు దుమారం**

**బెడిసికొట్టిన కాంగ్రెస్ స్కెచ్**



- 5 రాష్ట్రాల కోసం ప్లాన్.. తొలుత తెలంగాణకు 300 కోట్లు!
- ఆకస్మిక సోదాల్లో రూ.90 కోట్లు పట్టుకున్న ఐటీ శాఖ
- మిగతా సొమ్ము బట్వాడాపై హస్తం పార్టీ తర్జనభర్జన
- కడుపుమండిన కాంట్రాక్టర్లే ఐటీకి ఉప్పందించారా?
- కాంగ్రెస్ అవినీతిపై కన్నడ ప్రజాక్షేత్రంలో ఆసక్తికర చర్చ

› 7

## అటు కటిక చీకట్లు.. ఇటు కరెన్సీ వెలుగులు

- నోట్ల వర్షంలో తడిసిన కర్ణాటక మంత్రి శివానంద్
- కాళ్ల కింద నోట్లు పడినా పట్టించుకోకుండా జల్సా
- కాంగ్రెస్ పార్టీ నేత కొడుకు పెండ్లిలో ఘటన
- మంత్రి చేష్టలపై కన్నడిగులు, విపక్షాల మండిపాటు
- సమస్యలు పట్టించుకోకుండా జల్సాలేంటని ప్రశ్న

› 7

## ఖరగ్‌పూర్ ఐఐటీలో తెలంగాణ విద్యార్థి ఆత్మహత్య

- హాస్టల్ గదిలో ఉరేసుకున్న కిరణ్‌చంద్ర
- అమెరికా రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ విద్యార్థిని మృతి

› 7

## ప్లకార్డులు పట్టుకొన్నారని బీఆర్ఎస్ ఎంపీలపై ఫిర్యాదు

- ప్రివిలేజ్ కమిటీకి సిఫారసు చేసిన రాజ్యసభ చైర్మన్ ధన్‌కర్

› 3

## కేంద్ర ఉద్యోగులకు 4శాతం డీఏ

- ఈ ఏడాది జూలై 1 నుంచి వర్తింపు
- రైల్వేలో 78 రోజుల వేతనం బోనస్
- 6 యాసంగి పంటలకు ఎమ్మెస్పీ పెంపు
- కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

› 7










